క్లుప్తంగా

వాటర్ ప్లాంట్ వితరణ



భిక్కనూరు: మండలంలోని కాచాపూర్ గ్రామానికి బీబీపేట మండలం జనగామకు చెందిన ప్రముఖ బిల్డర్ తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి ఆదివారం వాటర్ ప్లాంట్‌ను బహుకరించారు. రూ.5.50 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు బీబీపేట వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, జనగామ ఉప సర్పంచ్ ఎల్లం తదితరులు ప్రారంభించారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



భిక్కనూరు: క్రీడలతో స్నేహబావం పెంపొందుతుందని బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ కాటిపల్లి వెంకటరమణరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన భిక్కనూరులో బీజేపీ కార్యకర్తల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడల్లో ప్రావీణ్యాన్ని పెంపొందించుకోవాలని, తద్వారా మానసిక ఉల్లసంతో పాటు శారీరక దారుడ్యానికి ఎంతగానో దోహదపడుతాయన్నారు. విజేతలు జైపాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రమేశ్, నర్సింలు, మహేశ్, రాజు, సిద్దరాములకు క్రికెట్ బ్యాట్‌లను బహూకరించారు.

అదమరిస్తే అంతే సంగతులు



తాడ్వాయి: తాడ్వాయి శబరిమాత ఆశ్రమం సమీపంలో కామారెడ్డి -ఎల్లారెడ్డి ప్రధాన రహదారిలో ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. కల్వర్టు శిథిలావస్థకు చేరుకోవడంతో పెద్ద గుంత ఏర్పడింది. వాహనదారులు ఆదమరిస్తే అంతేసంగతులు. వర్షం వస్తే గుంత కన్పించే పరిస్థితి లేదు.

ప్రమాదం అంచున ట్రాన్స్‌ఫార్మర్



నాగిరెడ్డిపేట: మండలంలోని ధర్మారెడ్డి పంచాయతీ పరిధి కన్నారెడ్డి గ్రామంలో రోడ్డు పక్కనే ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తక్కువ ఎత్తులో ప్రమాదకరంగా ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ పాఠశాల సమీపంలో ఉండటంతో విద్యార్థులు తరచూ అటువైపు వెళ్తున్నారు. అక్కడ ఎలాంటి రక్షణ ఏర్పాటు చేయకపోవడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

ఆనందంగా వనభోజనాలు



లింగంపేట: మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు ఆదివారం వన భోజనాలకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వన దేవతలకు ప్రత్యేక పూజలు చేసి అనంతరం విందు భోజనాలు ఆరగించారు. ఆట పాటలతో సాయంత్రం వరకు సందడి చేసి ఆనందంగా గడిపారు.

ముదిరాజ్ సంఘ కార్యవర్గం ఎన్నిక



సదాశివనగర్: మండల కేంద్రంలో ఆదివారం ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా లస్కర్ రాజు, ఉపాధ్యక్షునిగా పోసాని దుర్గయ్య, ప్రధాన కార్యదర్శిగా పోలెబోయిన రాములు, కోశాధికారిగా మాణిక్యం దేవదాసు, కార్యదర్శిగా పెసరి సాయిలును ఎన్నుకున్నారు. సలహాదారులుగా బాలయ్య, నర్సింలు, కిష్టయ్య, రమేశ్, బాలాజీ,మెట్టు చిన్న గంగయ్య ఎన్నికయ్యారు. ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ ఏ లోకి మార్చాలని ఈ సందర్భంగా తీర్మాణం చేశారు.

చదువుల్లో ఆదర్శం.. ఆటల్లోనూ అదుర్స్

- సదాశివనగర్ మోడల్ స్కూల్‌కు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు
- ఉపాధ్యాయుల సమష్టి కృషితో ఉత్తమ ఫలితాలు



సదాశివనగర్ ఆదర్శ పాఠశాల



ప్రార్థనలో పాల్గొన్న సదాశివనగర్ మోడల్ స్కూల్ విద్యార్థులు

సదాశివనగర్: గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యనందించేందుకు 2013లో ఏర్పాటు చేసిన ఆదర్శ పాఠశాలలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతున్నాయి. మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్‌లో పదో తరగతి చదివే విద్యార్థులు ప్రతి ఏటా వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారు. ఐదు నుంచి పది మంది వరకు 10 జీపీఏ సాధిస్తుండటంతో రాష్ట్రంలోనే మంచి గుర్తింపు పొందింది. ఇంటర్‌లోనూ ప్రతి ఏటా వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం విశేషం. టెన్త్, ఇంటర్‌లో మంచి ఫలితాలు సాధించడమే కాకుండా ఆటల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే జాజాల సురేందర్ నిధులు మంజూరు చేయించారు. మంచి ఫలితాలు సాధిస్తుండటంతో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులను అభినందించారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్, ఎమ్మెల్యే జాజాల సురేందర్ సైతం ప్రిన్సిపాల్‌ను అభినందించారు. రూ. 20 లక్షలతో పాఠశాలలో ఏటీఎల్(అటల్ టింకరింగ్ ల్యాబ్)ను ఏర్పాటు చేశారు. దీంతో కోవిడ్-19 కాలంలో విద్యార్థులు తయారు చేసిన సర్వీస్ రోబో, ఆటోమేటిక్ శానిటైజర్ డిస్పెన్సర్ ఎంతో ప్రాచుర్యం పొందాయి.

క్రీడల్లో ప్రత్యేక శిక్షణ...

చదువుతో పాటు క్రీడలు, ఆర్ట్స్, క్రాఫ్ట్స్, కంప్యూటర్ విద్య, స్పోకెన్ ఇంగ్లీష్, మొదలైన అంశాలపై ప్రిన్సిపాల్ భానుమతి ఆధ్వర్యంలో నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న 15 మంది విద్యార్థులు ఆర్మీలో, మరికొందరు పోలీస్ కానిస్టేబుల్, ఎస్సైలకు ఎంపికయ్యారు. 2015 నుంచి పాఠశాలకు చెందిన 30 మంది వరకు విద్యార్థులు ట్రిపుల్‌ఐటీలో సీట్లు సాధించారు.

అంతర్జాతీయ స్థాయే లక్ష్యం



విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నాం. ఫలితంగా ఇప్పటికే పలువురు బ్యాంకింగ్, సాఫ్ట్‌వేర్, ఆర్మీ తదితర వాటిల్లో ఇక్కడ చదివిన విద్యార్థులు స్థిరపడ్డారు.

–భానుమతి, ప్రిన్సిపాల్, మోడల్ స్కూల్, సదాశివనగర్

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



కాటేపల్లి తండాలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు



మోతె గ్రామంలో..



దోంగ్లీలో ఇంటింటి ప్రచారంలో బీజేపీ నాయకులు

పెద్దకొడప్‌గల్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేరళ రాష్ట్రం బీజేపీకి చెందిన విస్తారక్ సుమతి తెలిపారు. అదివారం కాటేపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు హన్మండ్లు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే సామాన్యులకు మేలు జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో నాయకులు రమగౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట: గ్రామ స్థాయిలో బీజేపీని పటిష్టం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని తమిళనాడు రాష్ట్రానికి చెందిన బీజేపీ నాయకుడు విజయ్ కుమార్ రంగరాజన్ సూచించారు. ఆయన మోతె గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దత్తురాం, రాంచందర్, నాయకులు ఎల్లమయ్య, బొల్లారం సాయన్న, వంశీ, నవీన్‌కుమార్, గంగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సంతోష్, ప్రభులింగం, కృష్ణమూర్తి, శ్రీను, విఠల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిరూరల్: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అని తమిళనాడుకు చెందిన బీజేపీ నాయకుడు విస్తారక్ తవం ఎథిరాజ్ అన్నారు. తిమ్మారెడ్డి, తిమ్మారెడ్డి తండా, రత్నాపూర్ గ్రామాల్లో ఆయన బీజేపీ నాయకులతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ఎన్‌రెడ్డి, సాయిబాబా పాల్గొన్నారు.

మద్నూర్: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాబోతుందని తమిళనాడు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోవిందరాజు జ్యోతి పేర్కొన్నారు. డోంగ్లీ మండల కేంద్రంలో ఆయన కేంద్రంలోని బీజేపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధనుంజయ్ పటేల్, శంకర్, ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, చక్రపాణీ, అరుణ్‌పటేల్, గంగాధర్, మోనప్ప, నాగ్‌నాథ్, విఠల్, హన్మంత్, సాయిరాం, శివ పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన జవాన్‌కు ఘన స్వాగతం



బైక్ ర్యాలీతో స్వాగతం పలుకుతున్న యువకులు

లింగంపేట: ఆర్మీలో జవాన్‌గా పని చేస్తూ ఇటీవల పదవీ విరమణ పొందిన సీహెచ్ శంకర్‌కు లింగంపేటలో ఆదివారం పలువురు యువకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో పాటు పదో తరగతి 2002 బ్యాచ్‌కు చెందిన స్నేహితులు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. కోమట్‌పల్లి గ్రామానికి చెందిన శంకర్ 19 ఏళ్ల పాటు జవాన్‌గా పని చేశారు. ఆయన స్వగ్రామానికి వస్తున్న సందర్భంగా లింగంపేటలో స్నేహితులు, యువకులు, విద్యార్థులు బైక్ ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జవాన్ శంకర్ తాను 19 ఏళ్లు దేశానికి అందించిన సేవలు, కష్ట, సుఖాలను స్నేహితులతో పంచుకున్నారు. కోమట్‌పల్లికి అందరితో కలిసి దేశభక్తి పాటలతో డిజే ఏర్పాటు చేసి ర్యాలీగా వెళ్లి ఇంటికీ వెళ్లి ఆయన పలకరించారు. శంకర్ స్నేహితులు అశోక్, శ్రీకాంత్, నవీన్, సుదర్శన్, బాలకిషన్, రంజిత్‌రెడ్డి, బన్సీలాల్, కాశీరాం పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ



బాన్సువాడ: మున్సిపాలిటీ పరిధిలోని తాడ్కోల్ బీడీ వర్కర్స్ కాలనీలో ఆదివారం ఎల్లమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. కాలనీ నుంచి మహిళలు ఊరేగింపుగా వెళ్లి ఎల్లమ్మ ఆలయంలో బోనాలను సమర్పించారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, మధుసుధర్‌రెడ్డి, సాయిరెడ్డి, చందు, విజయ్, శ్రీనివాస్, సుభాష్, అరుణ్‌రెడ్డి, పోశీరం పాల్గొన్నారు.

రాంపూర్ గ్రామంలో..



పిట్లం: మండలంలోని రాంపూర్ గ్రామంలో దుర్గమాత బోనాల పండుగ సందర్భంగా స్థానికులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాయణరెడ్డి, ఎంపీటీసీ సునీత తదితరులు పాల్గొన్నారు.

కుల సంఘాల ఆధ్వర్యంలో..

భిక్కనూరు: భిక్కనూరులో శ్రీ కృష్ణ యాదవ సంఘం, పాకనాటి నడిమి వాడకట్టు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఊరేగింపుగా వెళ్లి మహంకాళి, భూలక్ష్మి అమ్మవార్లకు బోనాలను సమర్పించి అనంతరం ఒడిబియ్యంతో మొక్కులు, ముడుపులు చెల్లించుకున్నారు.

ఆధ్యాత్మికం

నల్లపోచమ్మ అమ్మవారికి..



నిజాంసాగర్: మండలంలోని గున్కుల్ గ్రామంలో నల్లపోచమ్మ బోనాల ఉత్సవాలను వైభవంగా జరుపుకున్నారు. ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలను సమర్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాలీస్ రాజుపటేల్, కాశీరెడ్డి, బొర్ర సురేశ్, సాయిరెడ్డి, నరేశ్, శ్రీనివాస్‌గౌడ్, బాగారెడ్డి, మొగులాగౌడ్ పాల్గొన్నారు.

ఆలయ మండప నిర్మాణానికి భూమి పూజ



కామారెడ్డి టౌన్: మండలంలోని గర్గుల్ గ్రామంలో శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ మండప నిర్మాణానికి బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి భూమి పూజ చేశారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

నేడు శబరిమాత పాదుకాపూజ మహోత్సవం



తాడ్వాయి: తాడ్వాయిని శబరిమాత ఆశ్రమంలో సోమవారం పాదుకా పూజ మహోత్సవ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. గురు పౌర్ణమి సందర్భంగా ఉదయం గోపూజ, నిత్యపూజార్చన తదితర పూజలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఉమ్మడి కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరుకానున్నారు.

మాల్తుమ్మెదలో..



నాగిరెడ్డిపేట: నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తుమ్మెదలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహంకాళిదేవి అమ్మవారికి గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు నెత్తినబోనమెత్తుకొని ఉరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలను సమర్పించారు. దీంతోపాటు అమ్మవారికి ప్రత్యేకపూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు.

చెత్తను తొలగించరూ!



తాడ్వాయిలోని ఓపెన్ బావివద్ద పేరుకుపోయిన చెత్తా చెదారం

తాడ్వాయి: తాడ్వాయి లోని ఓపెన్ బావివద్ద పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. మిషన్‌బగీరథ పథకం కంటే ముందు ఇక్కడున్న బావిలోని నీళ్లనే స్థానికులు వినియోగించేవారు. బావి నుంచి గ్రామంలోకి నీటి సరఫరా కోసం పైపులైన్ కనెక్షన్ కూడా ఉందన్నారు. ప్రతిరోజు గ్రామపంచాయతీ ట్రాక్టర్ వచ్చి చెత్తాచెదారాన్ని తీసుకెళ్తున్నా కొందరు ట్రాక్టర్‌లో వేయకుండా ఆ బావి వద్ద వేస్తున్నారన్నారు. చెత్తా చెదారం పేరుకు పోవడంతో దోమలు, ఈగలు తయారై ప్రజలు రోగాన బారిన పడే వకాశముందన్నారు. అలాగే ప్రస్తుతం వర్షాలు కురయడంతో బావిలో నీరు కలుషితమయ్యే అవకాశముందన్నారు. అధికారులు స్పందించి బావివద్ద పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఆలయాల అభివృద్ధికి విరాళాల అందజేత



హనుమాన్ ఆలయ నిర్వాహకులకు విరాళాలను అందజేస్తున్న భక్తులు

పిట్లం: మండలంలోని పోతురెడ్డిపల్లి హనుమాన్ అలయ భూదానం కోసం నాల్చేర్ కిష్టాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ కిష్టారెడ్డి, మాజీ సర్పంచ్ బెతయ్య, సంగారెడ్డి పోస్ట్‌మాన్, సాయిరెడ్డి, జెడ్పీటీసీ భూమ్‌రెడ్డి నరసింహారెడ్డి తదితరులు విరాళం అందజేశారు. ఆలయ నిర్వాహకులు తేజ స్వామి మాట్లాడుతూ దాతల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.

లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి..

మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి రాజన్న సిరిసిల్ల జిల్లా బండలింగంపల్లి గ్రామానికి చెందిన సిరిగాద శ్రీనివాసాచారి రూ. 5,116 విరాళం అందజేశారు.

వైద్యులకు సన్మానం



కామారెడ్డి అర్బన్: కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, వాసవీక్లబ్, ఆర్కే విద్యాసంస్థల ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా ఆదివారం పట్టణానికి చెందిన డాక్టర్లు ప్రవీణ్‌గౌడ్, విజయ్‌రాజ్, పవన్, సాయిలు, చంద్రశేఖర్, సాయి అశోక్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ బాలు, రెడ్‌క్రాస్ సొసైటీ డివిజన్ కార్యదర్శి జమీల్, ఆర్కే చైర్మన్ జైపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సైదయ్య, వాసవీ క్లబ్ కార్యదర్శి శివకుమార్, రక్తదాతల సమూహం ప్రతినిధులు కిరణ్, శ్రీకాంత్‌రెడ్డి, రమణ, నాగసాయి, మధుసూదన్‌రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మత్తమాలలో 2006-07 బ్యాచ్ విద్యార్థులు..



ఎల్లారెడ్డిలో కలిసిన 2003-04 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

ఎల్లారెడ్డి రూరల్: ఎల్లారెడ్డిలో 2003–2004 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు, మత్తమాల గ్రామంలో 2006–2007 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. అనంతరం గురువులను సన్మానించారు.

ఆర్థిక సహాయం



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న చిన్ననాటి స్నేహితులు

భిక్కనూరు: గుండెపోటుతో మృతి చెందిన స్థానిక ఆటో డ్రైవర్ అంబల్ల రాజమల్లు కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. 1993–94 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు మృతుడి భార్య సుశీలకు రూ.27,500 ఇచ్చారు. కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పుర్ర బాల్‌రెడ్డి, టి.రాజలింగం, ముచ్చర్ల శ్రీనివాస్ రెడ్డి, పబ్బ సిద్ధేశ్వర్, ముదాం సురేందర్, తున్కి నర్సింలు, ఇస్కానిపేట రాజు, స్వామి, కొప్పుల శ్రీనివాస్, ఓం ప్రకాశ్‌లు పాల్గొన్నారు.

బాన్సువాడ రూరల్: ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన బాన్సువాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వీరేశం గుప్తా కుటుంబానికి బాన్సువాడకు చెందిన వ్యాపారి సిద్దంశెట్టి శివులు గుప్తా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పాతబాలక్రిష్ణతో కలిసి రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గంప బాలక్రిష్ణ, సాయిబాబ, మురళీధర్, బాలాజీ, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించితే చర్యలు



బాన్సువాడ: ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. పట్టణంలోని బీర్కూర్ రోడ్డు వద్ద పరిమితికి మంచి ఆటో వెళ్తున్న ప్రయాణికులను దించి అవగాహన కల్పించారు.

కాలుష్యాన్ని నియంత్రించే వరకు ఉద్యమం ఆగదు



భిక్కనూరు: ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ నుంచి వెలువడే కాలుష్యం నుంచి రక్షించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని కాచాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మైపాల్ అన్నారు. గ్రామంలో చేపట్టిన నిరసన దీక్షలు ఆదివారం నాటికి 69వ రోజుకు చేరుకున్నాయి. వీడీసీ ప్రతినిధులు అనిల్, శ్రీనివాస్, కిష్టరెడ్డి, నర్సింలు, రమేశ్, బాబు పాల్గొన్నారు.

వైద్యులు లేక.. వైద్యం అందక

సదాశివనగర్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆదివారం వైద్యులు రాకపోవడంతో రోగులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఎదురైంది. ఆస్పత్రికి వచ్చిన రోగులు ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచి చూశారు. చేసేది ఏమీలేక వెనుదిరిగి వెళ్లారు.



సంక్షిప్తం

హుండీ లెక్కింపు

బాన్సువాడ: పట్టణంలోని దుర్గామాత ఆలయంలో హుండీని ఆలయ కమిటి సభ్యులు లెక్కించారు. హుండిలో ఉన్న రూ.13,800 ఆలయ అభివృద్ధికి ఖర్చు చేయనున్నట్లు అలయ కమిటీ సభ్యులు రాఘవేంద్ర, విజయ్, శ్రీనివాస్, గంగాధర్, జగన్, విఠల్, రాజు వెల్లడించారు.

ఫోన్ పోతే ఫిర్యాదు చేయండి

బిచ్కుంద: మొబైల్ ఫోన్ పోతే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీఐ కృష్ణ తెలిపారు. సిమ్ కార్డును బ్లాక్ చేయించాలని సూచించారు.

దాబాల్లో మద్యం సేవిస్తే కేసులు

ఎల్లారెడ్డి: దాబాల్లోల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై గణేష్ హెచ్చరించారు. దాబా నిర్వాహకులతో పాటు మద్యం సేవించిన వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

బోరు తవ్వకం పనులు

సదాశివనగర్: మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి గ్రామంలో బోరు తవ్వకం పనులను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొలిపెల్లి మహేందర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు సంకరి లక్ష్మి రాజలింగం, ఎడ్ల రేణుకా నర్సింలు, విండో చైర్మన్ సదాశివరెడ్డి, వీడీసీ చైర్మన్ నర్సింలు, ఏఎంసీ డైరెక్టర్ ఆకుల సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

రేపు బైక్ ర్యాలీ

భిక్కనూరు: బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం భిక్కనూరులో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు రెడ్డిగారి రమేశ్‌రెడ్డి వెల్లడించారు. ఆదివారం ఆయన భిక్కనూరులో మీడియాతో మాట్లాడుతూ ర్యాలీ అనంతరం మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు అలకొండ రవీందర్‌రెడ్డి, గోల్కొండ శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నర్సింలు, రమేశ్, సిద్దగిరి పాల్గొన్నారు.

నేడు స్పీకర్ రాక

బాన్సువాడ: బాన్సువాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. మోస్రా మండలం చింతకుంట వద్ద ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ పనులకు శంకుస్థాపన చేస్తారు. పట్టణంలో రూ.1.30 లక్షలతో నిర్మించిన సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం, రైతు బంధు సమన్వయ సమితి కార్యలయం, దుకాణ సముదాయాలను ప్రారంభిస్తారని జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అంజిరెడ్డి తెలిపారు.

క్రికెట్ కిట్ల పంపిణీ



భిక్కనూరు: మండల కేంద్రంలోని పలు క్రీడా సంఘాలకు బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ తనయుడు గంప శశాంక్ ఆదివారం క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. యువత క్రీడల్లో రాణించి ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు రంజిత్‌వర్మ, రాకేశ్‌రెడ్డి, ఆకుల ప్రవీణ్, కనకరాజు, అరుణ్, సంజీవ్ పాల్గొన్నారు.